|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

టీ మీడియా (తెలుగు డిజిటల్) అనుబంధం

www.tmedia.net.in

సత్యం | సేవ | సంస్కారం | సమాజ శ్రేయస్సే మా ధ్యేయం | /TmediaNetIn | info@tmedia.net.in

18 ఆగస్టు 2026

మంగళవారం

శ్రీ పరాభవ నామ సంవత్సరం

దక్షిణాయనం

వక్ష ధుతువు | శ్రావణ మాసం

Spot Speed NEWS

## తిరుమలలో గదుల దళారి ముఠా గుట్టురట్టు




తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద నకిలీ గుర్తింపు పత్రాలతో వేరొకరి పేర్వతో గదులు పొంది వాటిని అధిక ధరలకు భక్తులకు విక్రయస్తున్న దళారి ముఠా ప్రయత్నాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం భగ్నం చేసింది.

ఆగస్టు 16న అప్పటికే ఒక గది పొందిన వ్యక్తి మరో గుర్తింపుతో తిరిగి గది కోసం క్యూలో నిలబడటాన్ని సీఆర్వో కార్యాలయం సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో అతడిని కేరళ మలప్పురం జిల్లాకు చెందిన ఆషిక్ అలీ పి.ఎం. (32)గా గుర్తించారు. అతని వద్ద రెండు నకిలీ ఆధార్ కార్డులు, గది రిజిస్ట్రేషనే స్లిప్, రూ.800 నగదు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

రంజిత్ అనే దళారి ఒక్కో గదికి రూ.1,000 చొప్పున ఇస్తామని తనను నియమించుకున్నట్లు ఆషిక్ విచారణలో వెల్లడించాడు. నకిలీ గుర్తింపు పత్రాలతో గదులు పొంధిడం, వాటిని దళారికి అప్పగించడం తన పని అని, ఆ గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయస్తున్నారని తెలిపాడు. ముఠాలోని ఇతర సభ్యులపై విచారణ కొనసాగుతోంది.

## ఆంజనేయ స్వామి మహాత్మ్యం



★ ఆంజనేయ స్వామి అంటే భక్తికి, బలానికి, ధైర్యానికి, వినయానికి ప్రతీక. శ్రీరాముడిపై అపారమైన భక్తితో, తన శక్తినంతా ధర్మ రక్షణకు అంకితం చేసిన మహనీయుడు హనుమంతుడు.

★ **జన్మ మహాత్మ్యం:** అంజనా దేవి, కేసరి దంపతులకు జన్మించిన హనుమంతుడు వాయుదేవుని అనుగ్రహంతో వాయుపుత్రుడిగా ప్రసిద్ధి చెందాడు.

★ **శ్రీరామ భక్తి:** హనుమంతుడి జీవితంలో అత్యంత గొప్పది ఆయన శ్రీరామ భక్తి. రాముడిని కలిసిన తరువాతా తన జీవితం మొత్తం రామసేవకే అంకితం చేసాడు.

★ **లంకాదహనం:** సీతమ్మను రావణుడు లంకలో బంధించిన విషయం తెలుసుకున్న హనుమంతుడు ఆమెకు శ్రీరాముడి సందేశాన్ని అందించాడు. రావణుడి అహంకారానికి హెచ్చరికగా లంకలో తన తోకకు నిప్పు పెట్టించుకున్నప్పటికీ, అదే అగ్నితో లంకను దహనం చేసాడు.

★ **సంజీవని పర్వతం:** లక్ష్మణుడు మీద చికిత్సకు సంజీవని మూలిక తీసుకురావడానికి పరమ శక్తితో హిమాలయానికి వెళ్లి పర్వతాన్ని మొత్తం తీసుకువచ్చాడు. ఇది ఆయన భక్తి, శక్తి, త్యాగానికి నిదర్శనం.

## చిలుక పలుకులు



ఒక అడవిలో పెద్ద రాయి చెట్టు మీద ఒక చిలుక తన పిల్లలతో కలిసి జీవించేది. ఒకరోజు గాలివాన రాగా ఆ గూడు కూలిపోయాయి. వారి రెండు పిల్ల చిలుకలు చెరువేటురు వెళ్లిపోయాయి. ఒకటి వేటగాడి దగ్గర, మరోటి ముని ఆశ్రమంలో పెరిగింది.

★ ఒకరోజు రాజు వేటకు వెళ్లగా, వేటగాడి ఇంటి దగ్గర చిలుక "ఎవడో వస్తున్నాడు! తరిమేయండి!" అని అరిపింది.

• మరో చిలుక ఆశ్రమంలో, "స్వాగతం మహారాజా!" అని పలికింది.

★ రాజు అడిగాడు: "ఒకే తల్లి పిల్లలైన మీ ఇద్దరి మాటల్లో ఇంత తేడా ఎందుకు?"

★ చిలుక చెప్పింది: "ఆ చిలుక వేటగాడి దగ్గర పెరిగింది. నేను మునుల ఆశ్రమంలో పెరిగాను."

**నీతి:** ఎలాంటి వారి సాంగత్యంలో ఉంటామో, మన మాటలు మరియు ప్రవర్తన కూడా అలాగే మారతాయి. మంచివారి సాంగత్యం మన జీవితాన్ని మంచిదారిలో నడిపిస్తుంది.

## ఈః రోజు ప్రత్యేకత

### కల్కి జయంతి



మహావిష్ణువు పదో అవతారంగా భావించే కల్కి భగవానుడి జన్మదినోత్సవాన్ని కల్కి జయంతిగా భక్తులు జరుపుకుంటారు.

హిందూ పురాణాల ప్రకారం, కలియుగం చివర్లో ధర్మాన్ని పునరుద్ధరించేందుకు శ్రీ మహావిష్ణువు కల్కి అవతారాన్ని ధరిస్తారని విశ్వాసం.

కల్కి జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, హోమాలు నిర్వహించి భక్తులు స్వామివారిని ఆరాధిస్తారు.

**ఆధ్యాత్మిక సందేశం:** అధర్మం ఎంత పెరిగినా., చివరికి ధర్మమే విజయం సాధిస్తుంది.

## నేటి పంచాంగం



వారం : మంగళవారం (భౌమవాసరః)

తిథి : శుక్ల పక్ష షష్ఠి
సా. 05:50 వరకు
తదుపరి సప్తమి



నక్షత్రం : స్వాతి (రోజంతా)

యోగం : శుభము

కరణం : బవ

సూర్యోదయం : 05:52 AM

సూర్యాస్తమయం : 06:30 PM



ఈః రోజు : మంగళ గౌరి వ్రతం